**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 02.10.2023** **సమయం: 1905 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.**మధ్యప్రదేశ్ , రాజస్థాన్ లలోఈ రోజు పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

**2.** ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు తెలంగాణ పర్యటనలో భాగంగా నిజామాబాద్ లో 8 వేల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

3. ఈ రోజు దేశ వ్యాప్తంగా గాంధీ జయంతిని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి మహాత్మునికి ఘనంగా నివాళులు అర్పించారు.

**4.** చైనాలోని హాంగ్ జౌ లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్ ఈ రోజు మూడు కాంస్య పతకాలను చేజిక్కుంచుకుంది. దీంతో భారత్ ఇప్పటి వరకు మొత్తం 56 పతకాలను గెలుపొందింది.

## MP-PM VISIT

-ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ రోజు మధ్య ప్రదేశ్ లోని గ్వాలియర్ లో 19 వేల 260 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అలాగే వెయ్యి 880 కోట్ల రూపాయల విలువైన ఐదు రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. 11 వేల 895 కోట్ల రూపాయల

వ్యయంతో నిర్మించిన ఢిల్లీ, వడోదర ఎక్స్ ప్రెస్ వే ను జాతికి అంకితం చేశారు. 140 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన **2 లక్షలకు పైగా ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన కింద నిర్మించిన ఇళ్లను , ప్రధానమంత్రి పట్టణ ఆవాస్ యోజన కింద నిర్మించిన 13 వేల ఇళ్లను ప్రారంభించారు.** గ్వాలియర్, షోపూర్ జిల్లాలో వెయ్యి 530 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న జల జీవన్ మిషన్ ప్రాజెక్టులకు నరేంద్రమోదీ శంకుస్థాపన చేశారు. అలాగే ఐఐటీ ఇందోర్ ప్రాంగణంలో నిర్మించిన విద్యాబోధన భవనానికి ప్రారంభోత్సవం చేసి..ఇతర భవనాలకు శంకుస్థాపన చేశారు..

--ఎస్.ఎస్.డి

**RAJASTHAN-PM VISIT**

-రాజస్థాన్ లోని చిత్తోర్ ఘడ్ లో ఏడు వేల కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మెహసానా-బట్టిండా- గురుదాస్ పూర్ గ్యాస్ గొట్టపు మార్గాన్ని ప్రారంభించారు. నాలుగు వేల 500 కోట్ల రూపాయల వ్యయంతో ఈ గొట్టపు మార్గాన్ని నిర్మించారు. అబురోడ్ లో హెచ్ పీసీఎల్ కు చెందిన ఎల్పీజీ ప్లాంట్ ను కూడా నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈ ప్లాంట్ లో ఏడాదికి 86 లక్షల వంటగ్యాస్ సిలిండర్లు గ్యాస్ నింపుకుని పంపిణీకి వెళతాయి. కాగా ప్రధానమంత్రి ధర-జలవార్- ఢీన్ ధార్ సెక్షన్ లో ఎన్ హెచ్-12 నాలుగు వరుసల మార్గాన్ని కూడా ప్రధానమంత్రి ప్రారంభోత్సవం చేశారు. దీనిని 1480 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారు. కాగా.. చిత్తోర్ ఘడ్- న్యూమిచ్ రైల్వే లైన్ తదితర డబ్లింగ్ చేసిన రైలు మార్గాలను కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు.

--ఎస్.ఎస్.డి

PM NIZAMABAD

-ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు మరోసారి తెలంగాణకు వస్తున్నారు. ఆయన నిజామాబాద్ లో 8 వేల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారు. రామగుండంలో 6 వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక ఎన్టీపీసీ 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని నరేంద్రమోదీ జాతికి అంకితం చేస్తారు. ఇందులో ఉత్పత్తి అయ్యే 85శాతం విద్యుత్ రాష్ట్రానికి తక్కువ ధరకు అందుబాటులోకి వస్తుంది. ఈ ప్రాజెక్టు ఉత్తర, దక్షిణ గ్రిడ్ అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుంది. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక సదుపాయాల మిషన్ –కింద 516 కోట్ల రూపాయల వ్యయంతో 20 జిల్లా కేంద్రాలలో నిర్మించే 50 పడకల కేర్ ఆస్పత్రి బ్లాక్ లకు నరేంద్రమోదీ శంకుస్థాపన చేస్తారు. 305 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ధర్మాబాద్, మనోహరబాద్ మధ్య, మహబూబ్ నగర్ –కర్నూలు మధ్య 348 కిలో మీటర్ల రైల్వేమార్గానికి మనోహరబాద్, సిద్ధిపేట మధ్య 76 కిలో మీటర్ల నూతన రైలుమార్గానికి నరేంద్రమోదీ ప్రారంభోత్సవం చేస్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2 గంటల 55 నిమిషాలకు బీదర్ విమాన స్థావరం నుంచి హెలికాప్టర్ లో నిజామాబాద్ చేరుకుంటారు. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల మైదానం నుంచి ఆయన అభివృద్ధి

పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.తిరిగి అనంతరం ఒక బహిరంగ సభలో మాట్లాడాక నిజామాబాద్ నుంచి బీదర్ విమానస్థావరానికి చేరుకుంటారు.

--MSL

**NEW GANDHI JAYANTI:**

-జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా ఈరోజు దేశ ప్రజలు ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తున్నారు. దేశవ్యాప్తంగానూ, విదేశాల్లో భారతీయ రాయబార కార్యాలయాల ద్వారాను ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో బాపు సమాధి రాజ్ ఘాట్ వద్ద ఈ ఉదయం సర్వమత ప్రార్ధన సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజ్ ఘాట్ లో ఈ ఉదయం మహాత్మా గాంధీకి పుష్పాంజలి ఘటించారు. మంత్రులు హరదీప్ సింగ్ పూరి, డాక్టర్ జితేంద్ర సింగ్, మీనాక్షి లేఖీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మొదలైన వారు గాంధీజీకి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి జాతిపితకు ఘనంగా నివాళి అర్పించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మా గాంధీ ఉద్బోధించిన సత్యం అహింస అనే సూత్రాలు ప్రపంచానికి కొత్త మార్గం చూపాయని తన జీవితమంతా ఆయన అహింసకు అంకితం అవడమే కాకుండా పరిశుభ్రత మహిళా సాధికారత స్వావలంబన రైతు హక్కుల కోసం కూడా ఆయన పోరాడారని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ తన శుభాకాంక్షలు తెలియజేస్తూ వలస పాలనపై భారత్ జరిపిన పోరాటంలో సత్యం అహింస అనే మార్గదర్శక సూత్రాలుగా నిలిచాయని అన్నారు స్వేచ్ఛ సమానత్వం కోసం బాపు

జరిపిన అవిశ్రాంతమైన పోరాటం భారత్ కే కాక భౌగోళిక సమాజానికి కూడా ఒక దిక్సూచి వలే పనిచేస్తుందని ఆయన చెప్పారు మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి ప్రజలు స్వావలంబన సార్వజనిక సౌభ్రాతృత్వం దేశ ప్రగతి కోసం కృషి చేయాలని ఆయన కోరారు.

మహాత్మా గాంధీ బోధించిన విషయాలు ఇప్పటికీ మనకు భవిష్య మార్గాన్ని నిర్దేశిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మహాత్మాగాంధీ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని సమైక్యత, కరుణని మరింతగా పెంపొందించేందుకు మానవాళి యావత్తుకు స్ఫూర్తిని ఇస్తోందని నరేంద్ర మోడీ చెప్పారు.

--ఎన్.ఎస్.డి

**ASIAN GAMES 2023 (1648 HRS)**

-చైనాలోని హాంగ్ జౌ లో జరుగుతున్న ఆసియా క్రీడలు-2023లో భారత్ ఈ రోజు మూడు కాంస్య పతకాలను చేజిక్కించుకుంది. దీంతో భారత్ కు ఇప్పటి వరకు 13 బంగారు, 21 వెండి, 22 కంచు పతకాలతో సహా మొత్తం 56 పతకాలను గెలుపొందింది. భారత మహిళలు, పురుషుల స్పీడ్ స్కేటింగ్-రిలే జట్టు-2 కాంస్య పతకాలు సాధించగా..టేబుల్ టెన్నిస్ లో మహిళల డబుల్స్ టోర్నమెంట్ లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. స్పీడ్ స్కేటింగ్ మూడు వేల మీటర్ల రిలే పోటీల్లో సంజనా బతుకా , కార్తీక జగదీశ్వరన్, హీరల్ సాధూ, ఆరత్ జూ, కస్తూరీలతో కూడిన భారత మహిళా స్పీడ్ స్కేటింగ్ రిలే జట్టు 3వ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఆర్యన్ పాల్, ఆనంద్ కుమార్, సిద్ధాంత్ విక్రమ్ లతో కూడిన భారత పురుషుల జట్టు- తమ చివరి ఈవెంట్ లో కాంస్య పతకాన్ని గెలుపొందింది.

మహిళల టేబుల్ టెన్నిస్ లో డబుల్స్ టోర్నీలో భారత క్రీడాకారిణులు ఐహికా ముఖర్జీ, సుతీర్ థా ముఖర్జీ, కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు.

-ఎన్.ఎస్.డి